# అల్లరి
ALLARI



## చెప్పుకోండి

- తిత్తిలోంచి తీయగలమేమో గానీ.. పోయలేం?

  – పాలు
- భూమిలో పుట్టింది. భూమిలో పెరిగింది. రంగేసుకొచ్చింది రామచిలుక?

  – ఉల్లిగడ్డ
- పెద్ద ఇంటిలో పొట్టివాణ్ని. నిలబెడితే ఇంటి నిండా నేనే?

  – దీపం



## పెద్దల మాట



**ఉత్సాహవంతులైన** యువకులు తమ జీవితాన్ని దేశ సంక్షేమం కోసం అంకితం చేయాలని మనమందరం భావిస్తాం. అయితే, ముందుగా వాళ్లకో జీవితాన్ని అందివ్వాల్సిన బాధ్యత కూడా మనందరిపైనే ఉంటుంది.

**• స్వామి వివేకానంద**

## పద్యం - భావం

**నోచిన తల్లిదండ్రికి దనూభవుడొక్కడె చాలు మేటి చే**
**జాచనివాడు వేరొకడు జాచిన లేదనకిచ్చువాడు నో**
**రాచి నిజంబు కాని పలుకాడనివాడు రణంబులోన మేన్**
**దాచనివాడు భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధీ!**

**భావం :** పూర్వజన్మ పుణ్యం కారణంగా.. చేయి చాచి ఇతరులను ధనం కోరని వాడు, ఇతరులు సహాయం కోరితే లేదనకుండా దానం చేసేవాడు, నోరు తెరిచి నిజం మాత్రమే పలికేవాడు, యుద్ధంలో వెన్నుచూపని ధైర్యవంతుడైన కొడుకు ఒక్కడు చాలు. అటువంటి కొడుకు మాత్రమే కొడుకు కానీ, ఇతరులైన వారు ఎంతమంది ఉన్నప్పటికీ ప్రయోజనం లేదు.

## టంగ్ ట్విస్టర్స్

A canner can can anything that he can,
But a canner can't can a can, can he?



## జతచేయండి

**కింది బొమ్మలను వాటి సరైన నీడలతో జతచేయండి**



## ఇజ్జతి

### బెంగాలీ కథ

**ఒకనాడు** రాజు కిష్ణచంద్ర.. 'సభల ఒక్కపారన్న గోపాల్ బంద్ ఇజ్జత్ తియ్యాలె!' అంట అనుకున్నడు. అంతట్లకే కచేరీలకు గోపాల్ అచ్చి.. రాజుకు సలాం జేశి.. ఆయినె కుర్చీల కూసున్నడు. 'గిదే మంచి టైం..' అనుకొని.. "నిన్న నాత్రి నాకో కలచ్చిందుల్ల! అండ్ల పాపం.. మన గోపాల్ ఇజ్జతంత వేయింది!" అంట అన్నడు. గోపాల్ ముచ్చట అనంగనే.. మంచిగైందనుకుంట కచేరిలున్న అందరు.. "చెప్పుండ్రి.. చెప్పుండ్రి!" అంట అడిగిండ్లు. గోపాల్ గూడ.. "చెప్పుండ్రి మారాజా!" అంట అడిగిండు. "ఆ.. నేను, గోపాల్ షికారుకు వోతం గదా! నిన్నగూడ గట్లనే వోతున్నమట. అంతట్లకే శీకటై.. మాకు దెల్వకుంట మేమిద్దరం శెరో కుంటల వడ్డం. నేను పాలు, పెరుగున్న కుంటల వడ్డ! పాపం.. మన గోపాల్ పెండనీళ్లు, బురుదున్న గుంటల వడ్డడు!" అంట జెప్పంగనే.. "మంచిగైంది బిడ్డ!" అంట అందరు ఇరుగ నవ్విండ్లు. రాజు ఇకమతు ఎర్కయిన గోపాల్.. "రాజా! అటెన్క ఏమైందో మీరు జెప్పుత లేరు!" అంట అన్నడు. "ఏమైంది!? నాకేం ఎర్కలేదు!" అంట అన్నడు రాజు. "అటెన్క మనిద్దరం ఎట్లనో అవుతలికి అచ్చినం. కడుక్కుందామంటె నీళ్లు లెవ్వు. తుడుసుకోను ఆకులు, బట్టలు లెవ్వు. ఇగ గాదని ఒకల పెయ్యి మీదిది ఇంకొకల్లం నాల్కెలతోని నాకి తుడుసుకోవాల్నని అనుకున్నం. నేను పాలు, పెరుగు నాకిన.. ఆ ఆసన ఇంకా వోలె!" అంట జెప్పిండు. గోపాల్ మతులబు ఎర్కయిన రాజు.. సప్పుడు జెయ్యక ఊకున్నడుల్ల!

... పత్తిపాక మోహన్



## మీకు తెలుసా?

**ఈ** భూమ్మీద ఎన్నోరకాల జీవరాశులు ఉన్నాయి. వాటిలోనూ అనేక జాతులు ఉంటాయి. అయితే, ఆరుద్ర పురుగు జాతిలో.. అత్యధికంగా మూడు లక్షల రకాలు ఉన్నాయి. ప్రపంచంలోనే అతిపెద్ద బంధువర్గం ఉన్న జీవి మరొకటి లేదట.



## పూరించండి

బొమ్మల ఆధారంగా ఖాళీలను పూరించండి.

